సింహగిరిపై ఘనంగా కూడారై ఉత్సవం



స్వామివారికి నైవేద్యం సమర్పించిన అర్చకుడు



ఎదురుసన్నాహోత్సవంలో పూలదండలతో నృత్యాలు చేస్తున్న అర్చకులు



పెళ్లి కుమార్తెగా గోదాదేవి

సింహాచలం: సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస పూజల్లో భాగంగా శనివారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఈనెల 13న భోగి పర్వదినంరోజు సాయంత్రం జరిగే గోదా రంఘనాథుల కల్యాణోత్సవానికి సంబంధించి ఎదురు సన్నాహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం గోదాదేవి ఉత్సవమూర్తిని ఆలయంలో తిరువీధిగా సింహగిరిపై ఉన్న గంగధార వద్దకు తీసుకెళ్లారు. అనంతరం అక్కడ అమ్మవారిని విశేషంగా అలకరించి పల్లకిలో వేంజేంపజేసి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ఆలయంలోంచి శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను పల్లకిలో తీసుకొచ్చి నీలాద్రిగుమ్మంవద్ద ఆస్థానమండపంలో వేంజింపజేశారు. ఎదురుసన్నాహోత్సవాన్ని వైభవంగా జరిపారు.అనంతరం కూడారై ఉత్సవ విన్నపపారాయణాన్ని చేశారు. ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకుడు సాతులూరి నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాద్రి ఆలయంలో భక్తులు

వెంకన్న ఆలయంలో ..

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని విశేషంగా నిర్వహించారు. గోదాదేవి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు భార్గవ్, శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వెంకటాద్రిపై..

పెందుర్తి: స్థానిక వెంకటాద్రిపై ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం కుడారై ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యులు చేతుల మీదుగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి 108 వెండి పాత్ర (గంగాళాలు)ల్లో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈవో నీలిమ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగాయి.



విశేష అలంకరణలో గోదాదేవి

విస్తంలో సందడిగా ఫ్రెషర్స్‌డే

పెందుర్తి: పినగాడి సమీపంలోని వెల్ఫేర్ (విస్తం) ఇంజినీరింగ్ కళాశాలలోని పాలిటెక్నిక్ విభాగం ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉన్నతస్థాయికి చేరుకోవడానికి సాంకేతిక విద్యలో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈసీఈ హెచ్‌వోడీ నాగమణి, విస్తం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీ కిరణ్, ఏవో సాయిరాం, పీడీ రమణారావు, హెచ్‌వోడీలు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న విస్తం ప్రతినిధులు

వాసవీ సంఘం అధ్యక్షుడిగా సంతోష్ గుప్తా

సబ్బవరం: సబ్బవరం మండలం వాసవీ సంఘం అధ్యక్షుడిగా తవ్వవానిపాలెంకు చెందిన దంగేటి సంతోష్ గుప్తా ఎన్నికయ్యారు. ఇరువాడ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం పెద్దలు పి.వరహాలు, పూర్ణిమ అధ్వర్యంలో ద్వర్యంలో కార్యవర్గ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా దంగేటి సన్యాసిరావు, ట్రెజరర్‌గా సతీష్ ఎన్నికయ్యారు.



కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న అతిథులు

అప్పన్న అన్న ప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి సోమవారం నగరంలోని పాండురంగపురానికి చెందిన వేపాడ దీక్షిత రెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. సింహగిరిపై పీఆర్‌వో కార్యాలయంలో విరాళాన్ని నగదు రూపంలో అందజేశారు. అనంతరం స్వామి వారి దర్శనం కల్పించారు.



దాత దీక్షితరెడ్డికి బాండ్ అందజేస్తున్న సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు



వేడుకల్లో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

ఘనంగా సంక్రాంతి సంబరాలు

సింహాచలం: జీవీఎంసీ 93వ వార్డు పరిధి నాయుడుతోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఆవరణలో మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు సందడి చేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఉద్యోగులకు నిర్వహించిన క్రికెట్, బాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, టగ్గఫ్ వార్, పాటల పోటీల విజేతలకు శంకర్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ బహుమతులు అందజేశారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్ , వైద్యులు అజయ్‌శర్మ, నస్రీన్, శిరీష, కృష్ణ, సుపర్ణ, మమత, కె.వి.సత్యనారాయణ, డీజీఎమ్‌లు కె.బంగారాజు, వి.రమేష్‌కుమార్, వేణుగోపాల్, ఏజీఎమ్ కనకరాజు, మేనేజర్‌లు శాస్త్రి, మూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

పరవాడ: గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండలంలో వాడచీపురుపల్లి, నాయుడుపాలెం గ్రామాల్లో రూ.కోటి 31 లక్షల అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు జరిపారు. వాడ చీపురుపల్లి శివారు దలాయిపాలెం, పోలిరెడ్డిపాలెం, నర్సాపురం, ప్రభుత్వ ఆస్పత్రి, నాయుడుపాలెం శివారు వెంకటపతిపాలెం, హస్తినాపురం, కొండవానిపాలెం గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పరవాడ మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాథరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచకర్ల ప్రసాద్, పరవాడ మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, ఎంపీటీసీ కూండ్రపు అక్కయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



వెంకటపతిపాలెంలో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

నేరాల నియంత్రణకు సహకరించండి

పెందుర్తి: సంక్రాంతి సమీపిస్తున్న తరుణంలో ప్రజలు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి క్రైం విభాగం సబ్ ఇన్‌స్పెక్టర్ డీ.సూరిబాబు సూచించారు. శనివారం పెందుర్తి కూడలి, వెంకటాద్రి సమీపంలో నేరాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో ప్రజల సహకారం అవసరమన్నారు.



అవగాహన కలిగిస్తున్న పెందుర్తి క్రైం ఎస్‌ఐ సూరిబాబు

అప్పన్న సన్నిధిలో దేవదాయశాఖ కమిషనర్



సింహగిరిపై దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాన్ని ఈవో వి.త్రినాథరావు అందజేశారు.



ప్రగతి పథంలో పెందుర్తి


పెందుర్తి పట్టణం వ్యూ

- కమర్షియల్‌గా దినదినాభివృద్ధి చెందుతున్న శివారు ప్రాంతం
- రియల్ ఎస్టేట్‌తో పాటు అన్ని రంగాల్లోనూ ముందడుగు
- చక్కటి నివాస యోగ్యత ప్రాంతంగా గుర్తింపు

పెందుర్తి: ఇటు చక్కటి గ్రామీణ నేపథ్యం..అటు పట్టణ అభిరుచికి దగ్గరగా ఉన్న ప్రాంతం పెందుర్తి. నగర శివారులో అత్యంత వేగంగా ప్రగతిపథంలో పెందుర్తి దూసుకుపోతోంది. ప్రస్తుతం కమర్షియల్‌గా నగరానికి ధీటుగా ముందడుగు వేస్తోంది. ఒకప్పుడు రెండు మూడు వేల గడపతో మారుమూల ప్రాంతంగా ఉన్న పెందుర్తి ప్రస్తుతం వందలాది అపార్ట్‌మెంట్‌లు..గ్రూప్ హౌస్‌లు..విస్తరిస్తున్న లేఅవుట్‌లతో అత్యంత ఖరీదైన (లివింగ్ కాస్ట్) ప్రాంతంగా మారుతోంది. ఇక్కడ చిన్నాపెద్దా కంపెనీల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరుగుతున్న కారణంగా ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇతర ఉన్నత వర్గాల ప్రజలు ఈ ప్రాంతానికి ఆకర్షితులవుతున్నారు. పెందుర్తి పరిసర ప్రాంతాల్లో స్థలాలు కొనుగోలు చేసి తమ అభిరుచికి అనుగుణంగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు నగరం నడిబొడ్డున ఉన్న పలు వ్యాపారసంస్థలు ప్రస్తుతం పెందుర్తి కేంద్రంగా తమ వ్యాపారాలను విస్తరిస్తున్నాయి. వస్త్ర దుకాణాలు, మాల్‌లు, సెల్‌ఫోన్ కంపెనీలు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు ఇక్కడ బ్రాంచ్‌లు పెట్టేందుకు అమితాసక్తి చూపుతున్నాయి. దీంతో కమర్షియల్‌గా ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోంది.

దూసుకుపోతున్న 'రియల్' ఎస్టేట్

గత పదేళ్లుగా పెందుర్తి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం విశేష అభివృద్ధి సాధించింది. పెందుర్తి, చినముషిడివాడ, సుజాతనగర్, పురుషోత్తపురం, వేపగుంట, నాయుడుతోట ప్రాంతాల్లో అత్యధిక కొనుగోలు శక్తి కలిగిన వారు ఉండడంతో వాణిజ్య, ఆస్తి పెట్టుబడిదారులకు ఇది నెలవుగా మారింది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో అత్యధిక పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. పెందుర్తి ప్రాంతంలో అధిక శాతం వ్యాపారులు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులతో పాటు భారీ, మధ్య తరగతి కంపెనీలు సమీపంలో ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం లాభదాయకంగా ఉంది. ఈ విషయాన్ని గుర్తించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు విరివిగా ఇండి విడ్యువల్ స్థలాలు/ఇళ్లతో పాటు గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లను వేయడానికి అమితాసక్తి చూపుతున్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో బేకరీలు, వస్త్ర, ఆటోమొబైల్, హోటళ్ల వ్యాపారం కూడా అభివృద్ధి చెందింది.

ఇక్కడి పరిస్థితిని గమనిస్తున్న ప్రముఖ విద్యా సంస్థలన్నీ తమ శాఖలను పెందుర్తిలో ఏర్పాటు చేశాయి. సుజాతనగర్, చినముషిడివాడ ప్రాంతాల్లో ఇటీవలకాలంలో పదుల సంఖ్యలో హోటళ్లు వెలిసి లాభదాయకంగా నడుస్తున్నాయి. పెందుర్తి శివారు ప్రాంతాల్లో దాబాలు కూడా ఆకర్షణీయంగా ఉన్నాయి.

ప్రశాంత వాతావరణం

గ్రామీణ ప్రాంతానికి అతి దగ్గరగా ఉన్న పెందుర్తి ప్రాంతం ఇంతగా కమర్షియల్ హంగులు పులుముకోవడానికి ప్రధాన కారణం ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించే వెసులుబాటు ఉండడమే. నగరంలో ముఖ్య ప్రాంతాలతో పోలిస్తే పెందుర్తి ప్రాంతంలో కాలుష్యం బెడద తక్కువ. అదే సమయంలో నగరంలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రహదారుల విస్తరణ జరగడం ఈ ప్రాంత అభివృద్ధికి మరో కారణం. నగరంలోని ఏ ప్రధాన కూడలికి అయినా పెందుర్తి నుంచి బీఆర్‌టీఎస్ రహదారిపై కేవలం 30 నిమిషాల్లో చేరుకునే అవకాశం ఉండడంతో పెందుర్తి ప్రాంతంలో నివాసం ఉండేందుకు అంతా ఆసక్తి కనబరుస్తున్నారు.

'పేస్'తో బంగారుబాట

పెందుర్తి: ఐఐటీ, మెడికల్ (నీట్) ప్రవేశ పరీక్షల్లో తొలి ప్రయత్నంలోనే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కలలను నిజం చేస్తోంది పేస్ విద్యా సంస్థ. నగరంలోని ఆశీలుమెట్ట వద్ద తొలిసారిగా తరగతులు నిర్వహిస్తున్న ఈ సంస్థ దేశ వ్యాప్తంగా పేరుగాంచింది. రెండున్నర దశాబ్దాలుగా ఐఐటీ, మెడికల్ విభాగాల్లో నిష్ణాతులైన సిబ్బందితో విద్యార్థులకు ఇక్కడ తర్ఫీదునిస్తున్నారు. పేస్‌లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని మొదటి ప్రయత్నంలోనే సునాయసంగా చేరుకుంటున్నారు. దేశంలోని ప్రముఖ ఐఐటీ, మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించాలంటే పేస్ విద్యా సంస్థ ద్వారానే సాధ్యమని విద్యార్థులు నమ్మకం వ్యక్తంగా చేస్తున్నారు. ప్రస్తుతం సంక్రాంతి సందర్భంగా ఐఐటీ, నీట్ స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నాణ్యతకు మారుపేరు రాజమండ్రి సిల్క్‌హౌస్

పెందుర్తి: గోపాలపట్నం కేంద్రంగా నాలుగు దశాబ్దాల క్రితం ప్రస్థానం మొదలుపెట్టిన రాజమండ్రి సిల్క్‌హౌస్ ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తోంది. ముఖ్యంగా సంక్రాంతితో పాటు ఇతర పండగల సమయంలో ప్రజలకు రాజమండ్రి సిల్క్ హౌస్ చక్కటి ఛాయిస్. ఇక్కడ నాణ్యమైన వస్త్రాలు తక్కువ ధరలకు అందుబాటులో ఉంటాయని ప్రజల నమ్మకం. పండగ సమయంలో మహిళలకు అన్ని రకాల చీరలు, డ్రెస్‌లతో పాటు మగవారికి లెనిన్, కాటన్ వంటి ప్రత్యేక రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని రాజమండ్రి సిల్క్‌హౌస్ అధినేత పి.ముఖలింగం అన్నారు.


పి.ముఖలింగం, రాజమండ్రి సిల్క్‌హౌస్, అధినేత

అభి'రుచి'లో మేటి అంబిక

పెందుర్తి: పెందుర్తి నడిబొడ్డున దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం వెలసిన శ్రీఅంబిక బేకరీ, స్వీట్స్ ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల అభి'రుచి'కి చేరువైంది. సంప్రదాయ పద్ధతిలో నాణ్యమైన మిఠాయిలు, బేకరీ పదార్థాలను అందిస్తున్న అంబిక స్వీట్స్ దినదినాభివృద్ధి చెందింది. నాడు చిన్నపాటి భవనంలో ప్రారంభమైన అంబిక ప్రస్థానం నేడు నగర వ్యాప్తంగా బ్రాంచ్‌లతో పాటు విజయనగరం జిల్లా వ్యాప్తంగా కూడా బ్రాంచ్‌లు పెట్టి అక్కడి ప్రజలకు నాణ్యత విషయంలో రాజీ పడకుండా స్వీట్స్ అందిస్తోంది. విశాఖ, విజయనగరం ప్రాంతాల్లో శుభకార్యాలు, ఆధ్యాత్మిక వేడుకలకు స్వీట్స్ కావాలంటే అంబికానే కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. అంబిక సంస్థ ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి కల్పిస్తోంది. రానున్న రోజుల్లో కూడా తమ బ్రాండ్‌కు తగ్గట్టు ప్రజలకు నాణ్యతతో కూడిన స్వీట్స్‌ను అందుబాటు ధరల్లో అందించడమే తమ లక్ష్యమని అంబిక స్వీట్స్ అధినేత నూలు గణేష్ చెప్పారు.


నూలు గణేష్, అంబిక స్వీట్స్ అధినేత



అప్పన్న కొండకు చేరుకున్న దీక్షధారులు


సింహాచలం చేరుకున్న శ్రీనృసింహ దీక్షధారులు

సింహాచలం: శ్రీ నృసింహ దీక్షలు విరమించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలు, విశాఖ ఏజెన్సీలోని పలు ప్రాంతాల నుంచి దీక్ష ధారులు శనివారం రాత్రికి సింహాచలం చేరుకున్నారు. సింహాచలంకు చెందిన సింహాద్రి మఠం ఆధ్వర్యంలో రాత్రి కొండ దిగువ తొలిపావంచా వద్ద స్వామివారి సామూహిక పూజను నిర్వహించారు. వేదికపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి చిత్రపటాన్ని ఉంచి అష్టోత్తర శతనామావళి జరిపించారు. రాత్రి సింహాద్రి మఠం తరఫున గురుస్వామి కోరెడ్డి సురేంద్ర దీక్ష ధారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

నేడు సింహగిరిపై దీక్ష విరమణ

సింహగిరిపై ఆదివారం దీక్షల విరమణకు సంబంధించి సింహాచలం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 6.30గంటల నుంచి కల్యాణమండపంలో శాంతి హోమం నిర్వహించనున్నారు. అదేసమయంలో దీక్ష ధారులందరూ తిరుముళ్లను శిరస్సుపై పెట్టుకుని హోమాన్ని వీక్షిస్తూ ఆలయంలోకి వెళ్లి స్వామిని దర్శించుకునే వీలు కల్పిస్తారు. అనంతరం శ్రీగోకులం వద్ద వైదికులు తిరుముళ్లు తీసుకుని దీక్ష విరమింపజేస్తారు. దీక్షధారులందరికీ ఆదివారం దేవస్థానం బస్సుల్లో కొండ పైకి, కొండదిగువకి ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తారు. మధ్యాహ్నం అన్నప్రసాద భవనంలో భోజనం అందిస్తారు.

పక్షులను, పర్యావరణాన్ని కాపాడుదాం





పక్షులను కాపాడి పర్యావరణ సమతుల్యానికి బాటలు వేద్దాం. ఈ మేరకు సత్వా నేచురల్స్ స్టోర్‌కు వచ్చే వినియోగదారులకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకొస్తున్నాం. సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వల్ల పక్షుల మనుగడకు ముప్పు ఏర్పడింది. అలాగే క్రిమి సంహారక మందులతో పంటలు పండించడంతో ఆ ఆహార గింజలు తిని చిన్నచిన్న కీటకాలు, పక్షులు మృత్యువాత పడుతున్నాయి. నగరీకరణలో భాగంగా చెట్లు నరికి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో పక్షుల గూళ్లు కట్టుకునే నివాస పరిస్థితులు తగ్గిపోయాయి. పక్షులు తమ జీవనాన్ని కొనసాగించే వాతావరణాన్ని కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పక్షులకు ఆహారం, నీరు అందించి, ఇంటి ఆవరణలో వరి కంకులు, గూళ్లు అమర్చి పక్షులకు నివాసాన్ని కల్పించాలి. అంతరించిపోతున్న పిచ్చుకలు, పావురాలు, రామ చిలుకలు ఇతర పక్షులను కాపాడుకునేలా సత్వా నేచురల్స్ కృషి చేస్తోంది. రైతుల నుంచి వరి కంకులు సేకరించి అదే ధరకు తమ స్టోర్‌కు వచ్చే కస్టమర్లకు అందించి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నాం.

– వి.లక్ష్మీ తేజ, సత్వా నేచురల్స్, సీతమ్మధార.

జీవనశైలిలో మార్పుల వల్లే క్యాన్సర్



మహారాణిపేట : జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ప్రకృతి పరంగా దొరికే ఆహారం లేకపోవడం, అర్బన్‌లో ఎక్కువగా జంక్ ఫుడ్‌కు అలవాటు పడుతుండడంతో పురుషులు, స్త్రీలు అన్న తేడా లేకుండా అందరూ క్యాన్సర్‌కు గురవుతున్నారు. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు పురుషులు కన్నా ఎక్కువగా ఉన్నారు. తగినంత వ్యాయమం లేకపోవడం, పొగాకు వినియోగం, ఖైనీ, ఆల్కహాల్ వినియోగం వల్ల లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. వ్యాయమం చేయడం, ఊబకాయాన్ని నివారించడం, జీవన శైలి మార్పులు ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణను అందిస్తున్నారు. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు.

– డాక్టర్ బిల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

శ్రీకరం..శుభకరం..'మీనాక్షి'

పెందుర్తి: వేపగుంట–పినగాడి రహదారి చీమలాపల్లి వద్ద అత్యాధునిక సాంకేతికతో నిర్మించిన మీనాక్షి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ శుభకార్యాలకు నెలవుగా మారింది. ముఖ్యంగా ఎగువ మధ్య తరగతి, ఉన్నత వర్గాల శుభకార్యాలకు అనుగుణంగా విశాలంగా 'మీనాక్షి'ని రూపొందించారు. దాదాపు 200 కార్లు పార్కింగ్ చేసుకునే వీలున్న ఈ కన్వెన్షన్‌లో 3 వేల మంది అతిథులకు ఆతిథ్యం అందించే వెసులుబాటు ఉంది. శుభకార్యాలతో పాటు రాజకీయ, ఇతర సమావేశాలకు ఇక్కడ అనువుగా ఉంటుందని మీనాక్షి కన్వెన్షన్ ప్రతినిధి కృష్ణ కిరణ్ తెలిపారు.

సాంకేతిక విద్యారంగంలో 'బెహరా' ముందడుగు


డాక్టర్ బెహరా విజయ చైతన్య, బెహరా విద్యాసంస్థల ఎండీ

పెందుర్తి: అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో ఏర్పాటైన బెహరా ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు చక్కటి ఫలితాలతో ముందడుగు వేస్తున్నాయి. ప్రస్తుత కాలంలో సాంకేతిక విద్యలో ఉన్న పోటీకి అనుగుణంగా విద్యార్థులకు తగిన వసతులు కల్పించడంతోపాటు చక్కటి నైపుణ్యం ఉన్న అధ్యాపకులతో తర్ఫీదు ఇస్తోంది. తద్వారా విద్యార్థులకు మెరుగైన ఉపాధి కల్పనకు మార్గం సుగమం చేస్తోంది. పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, ఐటీఐ, నర్సింగ్, బీఈడీ కళాశాలల ద్వారా పూర్తిస్థాయి సౌకర్యాలతో విద్యను అందిస్తున్నామని బెహరా విద్యా సంస్థల ఎండీ డాక్టర్ విజయ చైతన్య తెలిపారు. తమ విద్యాసంస్థల ద్వారా తరచూ సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు.

మెరుగైన వైద్యానికి కేరాఫ్ 'ఎస్ఆర్'


ఇ.సత్యానంద్ కుమార్, చైర్మన్, ఎస్.ఆర్. ఆస్పత్రి

పెందుర్తి: గోపాలపట్నం రైతుబజార్ వద్ద ఉన్న ఎస్.ఆర్. ఆస్పత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మన్ననలు పొందుతోంది. ఈ ఆస్పత్రిలో న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ వంటి కీలక విభాగాలతో పాటు అన్ని రకాల వైద్య నిపుణులు నిరంతరం అందుబాటులో ఉంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారి హెల్త్ కార్డులతో పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ ఈ.సత్యానంద్‌కుమార్ తెలిపారు. తమ ఆస్పత్రిలో ఎన్‌టీఆర్ వైద్య సేవలు, ఈఎస్ఎస్ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ 'ఆది' బాధ్యత


ఎస్.ఆదినారాయణ, ఆది విద్యాసంస్థల అధినేత

పెందుర్తి: పెందుర్తి కేంద్రంగా రెండున్నర దశాబ్దాలుగా విద్యార్థులకు తగిన శిక్షణ ఇస్తూ వారి అత్యుత్తమ ఫలితాలకు బాట వేస్తోంది 'ఆది' ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్. డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమో, ఇంటర్మీడియట్ విద్యార్థులతో పా టు గేట్, ఈ–సెట్, బ్యాంక్, పోలీస్, రైల్వే, ఆల్ ఇండియా సైనిక్ స్కూల్, జవహర్ నవోదయ, రాష్ట్రీయ మిలటరీ పాఠశాల, ఒలంపియడ్, ఐఐటీ, నీట్ పోటీలకు నిష్ణాతులైన కోచింగ్ బృందం శిక్షణ ఇస్తోంది. పేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ అందిస్తున్నామని సంస్థ అధినేత ఎస్.ఆదినారాయణ తెలి పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తాము బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు.

జేఎస్ఆర్ సిల్క్స్‌లో ఆఫర్లకు విశేష ఆదరణ



సీతంపేట : జగదాంబ థియేటర్ కాంప్లెక్స్‌లో గల జేఎస్ఆర్ షాపింగ్‌మాల్‌లో ఆఫర్లకు విశేష ఆదరణ లభిస్తోంది. సంక్రాంతి పండగ సందర్భంగా అన్ని వస్త్రాలపై 50 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తోంది. మెగా సేల్‌లో భాగంగా ఆధునిక, సంప్రదాయ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. ఫ్యాన్సీ, డిజైనర్, సిల్క్, బెనారస్ చీరలు, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్, కుర్తీస్, లెహంగాస్, గాగ్రాస్, కిడ్స్, వెస్ట్రన్ వేర్ దుస్తులు షోరూంలో ఆకట్టుకుంటున్నాయి. కుర్తీస్ రూ.99ల నుంచి మొదలు కానుండగా, చీరలు రూ.149 నుంచి ధరల్లో లభిస్తున్నాయి. వెస్ట్రన్ వేర్ రూ.249, 4 దుపట్టాస్ రూ. 299, 4 సిల్క్ శారీస్ రూ.599, 4 కాటన్ శారీస్ రూ. 599ల నుంచి లభిస్తాయని షోరూం ప్రొప్రైటర్ వేగి జగదీష్‌కుమార్ తెలిపారు.

వేంకటేశ్వరస్వామి అలంకరణలో అప్పన్న



సింహాచలం: సింహగిరిపై జరుగుతున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వేంకటేశ్వరస్వామి అలంకారంలో దర్శనమిచ్చాడు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని వేంకటేశ్వరస్వామిగా అలంకరించి శ్రీదేవి,భూదేవి సమేతంగా పల్లకిలో వేంజింపజేశారు. ఆళ్వారులను మరొక పల్లకిలో వేంజింపచేశారు. సింహగిరి మాడ వీధిల్లో ఘనంగా తిరువీధి నిర్వహించారు.

గొల్లలపాలెం నుంచి పాదయాత్రగా..

సబ్బవరం: మండలంలోని పెదగొల్లలపాలెంలో అప్పన్న మాలధారణ భక్తులకు దీక్ష పూర్తికావడంతో శనివారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. దీక్ష పూర్తయిన 60 మంది భక్తులు గ్రామం నుంచి సింహాచలం కొండపైకి పాదయాత్రగా వెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పరవాడ: అనకాపల్లి–గాజువాక జాతీయ రహదారి.. లంకెలపాలెం సమీపంలో మరిడిమాంబ ఆలయం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పసుపులేటి బాలాజీ తీవ్రంగా గాయపడ్డాడు. లంకెలపాలెం మరిడిమాంబ ఆలయం సమీపంలో లారీలకు పెయింటింగ్ పనులు చేసిన అనంతరం ఇంటికి వెళ్లడానికి రోడ్డుపై నిల్చున్న బాలాజీని అనకాపల్లి నుంచి గాజువాక వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. గాయపడిన బాలాజీని స్థానికులు అగనంపూడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.